# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

## GADWAL–509126

## Jogulamba Gadwal Dist.,Telangana State

# MANA URU MANA CHARITRA

**MYVILLAGE: Paipadu MANDAL: Waddepally DISTRICT: Jogulamba Gadwal**

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTEDBY:**

| S.No | Name oftheStudent | RollNo: | Group |
|---|---|---|---|
| 1 | K. KALYANI | 20033089405013 | B.BOM |
| 2 | K. SRIVANI | 200330894445013 | BZC |
| 3 | K. SWAPNA | 20033089445014 | BZC |
| 4 | B. RAJU | 20033089129510 | BA |
| 5 | K MAHESH | 20033089129525 | BA |
| 6 | K. HARITHA | 20033089445011 | BZC |
| 7 | V. ABHITHA RANI | 20033089441006 | MPC |

M.mahesh

SUPERVISOR :

P.J.J

**P.Jiva Jayaraja Guru** :

(CollegeCoordinator)

4/2/23

**Principal**

PRINCIPAL
GOVT. DEGREE COLLE
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

GOVERNMENT DEGREE COLLEGE

JOGULAMBA GADWAL DIST

SHANTHINAGAR

TOPIC : MANA URU MANA CHARITRA

VILLIAGE : PaiPadu

PREPARED BY : K. Kalyani
K. Srivani
K. Swapna
B. Raju
K. Mahesh
K. Haritha
V. Abhitha
B. Parusha Ramudu
H. Srinu

# పైపాడు గ్రామం

## పరిచయం :

మా ఊరు పైపాడు గ్రామం. వడ్డేపల్లి మండలం, జోగులాంబ గద్వాల జిల్లాకు చెందినది.

ఇది మండల కేంద్రమైన వడ్డేపల్లి నుండి 3 కి.మీ. దూరంలోను, సమీప పట్టణమైన కర్నూలు నుండి 30 కి.మీ. దూరంలోనూ ఉంది.

2016 అక్టోబరు 11 న చేసిన తెలంగాణ జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ గ్రామం పాత మహబూబ్ నగర్ జిల్లాలోని ఇదే మండలంలో ఉండేది.

2011 జనాభా లెక్కల ప్రకారం ఈ గ్రామం 637 ఇళ్లతో, 2804 జనాభాతో 999 హెక్టార్లలో విస్తరించి ఉంది.

గ్రామంలో మగవారి సంఖ్య 1428, ఆడవారి సంఖ్య 1376. షెడ్యూల్డ్ కులాల సంఖ్య 692 కాగా షెడ్యూల్డ్ తెగల సంఖ్య 70. గ్రామం యొక్క జనగణన లొకేషన్ కోడ్ 576387. పిన్ కోడ్ 509126.

2001 లెక్కల ప్రకారం గ్రామ జనాభా 2590. ఇందులో పురుషుల సంఖ్య 1305, స్త్రీల సంఖ్య 1285.

గృహాల సంఖ్య 542.

## భౌగోళిక నైసర్గిక స్వరూపం :

మా గ్రామంలో వరస బావి, ఊర బావి, పెద్ద బావి, అమరేశ్వర లింగం బావి, కమలేశ్వర లింగం బావి, బావులనే బావులు ఉన్నాయి. ఈ బావుల ద్వారానే త్రాగడానికి, బట్టలు ఉతకడానికి, పశువులకు మరియు ఇతర అవసరాలకు మా గ్రామ ప్రజలంతా నీటిని మట్టి కుండల ద్వారా తెచ్చుకునేవారు.

మొరల్ల వాగు, ఉప్పాంగు వాగు, కుంట చెరువు, బోర్ బావులు ఇలా ఎన్నో నీటి వనరుల సౌకర్యాలు ఉన్నాయి.

తుమ్మిళ్ల డ్యామ్ నుండి కాలువ అనగా R.D.S. కాలువ నెం : 27, 28, 29 ద్వారా పంట పొలాలకు నీరు అందుతుంది. మరికొన్ని భూములకు బోరు బావులు, బోరులు ఉన్నాయి. మా గ్రామంలో సుమారుగా 70 బోరుల ద్వారా పంట పొలాలకు సరిపడు నీరు వాడుకున్న తరువాత మిగులు నీరు కాలువల ద్వారా వాగుకు చేరి మా క్రింది గ్రామాలకు చేరుకుంటాయి.

మా గ్రామంలో మొత్తం భూములు 885.72 ఉన్నాయి. వ్యవసాయ యోగ్యమైన భూమి మరియు నీటి పారుదల భూమి 602.59 హెక్టార్లు.

బంజరు భూములు 60.93 హెక్టారు. వర్షపు నీరుతో పండే పొలాలు 222.2 హెక్టారు.

※ చారిత్రక అంశాలు ※

మా గ్రామం 1850 సంవత్సరంలో ఏర్పడింది. అప్పట్లో రాజకార్లు ఒకొక్క గ్రామానికి ఒక పేరు పెడుతూ మా గ్రామానికి పైపాడు అని పేరు పెట్టారు.

మా గ్రామంలో ఆదినారాయణ స్వామి ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మ వారి ఆలయం. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మనుమరాలు అయిన రాసిన కాలజ్ఞానంను అందరికీ తెలియచేస్తూ, తన ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా ఎంతో మంది భక్తులను కొలువైన తల్లి ఈశ్వరీదేవి అమ్మవారు... సుమారు 100 సంవత్సరాలు జీవించి జీవ సమాధి అయ్యారు.

అప్పట్లో మా గ్రామంలో ప్రజల జీవనవిధానంలో ఎన్నో కష్ట పరిస్థితులు ఎదురుకొన్నారు.

పూర్వము బ్రాహ్మణ, కాపుల వారు మదిగ వారిని చాలా చిన్న చూపు చూసేవారు. మదిగ వారు బానిస బ్రతుకు బ్రతికారు.

కాని ఇప్పట్లో ప్రజలు చాలా సంతోషంగా జీవనం కొనసాగిస్తున్నారు. ఎక్కువ మంది ప్రజలు కలిసి కట్టుగా ఉంటారు. ఇరుగు పొరుగు వారిని చాలా ప్రేమగా పలకరిస్తు ఉంటారు. సొంత వారిగా భావిస్తారు. గ్రామంలో ఉండే పెద్దవారు. అనగా ఊరి మధ్యలో ఉండే రచ్చబండ మీద కూర్చుంటారు. ఒకరి విషయాలు ఒకరు చెప్పుకొని వారి భాదలు కష్టాలను పంచుకుంటారు. ఒకరికి ఆపద వచ్చిన అందరు కలిసి సహాయం చేసుకుంటారు. వీరు ఎక్కువగా జొన్న రొట్టెలు, అన్నం ఆహారంగా తీసుకుంటారు.

పొలం పనులు కొంతమంది, మరి కొందరు తమకు నచ్చిన వ్యాపారాలలో, ఉద్యోగాలలో పని చేస్తారు. మా గ్రామంలో ఎక్కువగా వ్యవసాయం పనులు చేస్తారు. అరుగులపై గంటల తరబడి ముచ్చట్లు, తరగని అనురాగాలు సంతోషాన్నిచే సమూహాలు. రద్దీగా ఉన్న పట్టణాలలు కన్నపు చల్లని వాకిళ్ళు. వాకిళ్ళ ముందు ముగ్గులు అరు బయట మంచాలు వేసుకొని చల్లని గాలిని ఇచ్చే పచ్చని చెట్లు. ఇది మా ఊరి అందాలు.

## వృత్తి కులాలు

మా గ్రామంలో పూర్వము కొఱ్ఱలు, జొన్న, రాగులు, సజ్జలు, మినుములు, కంది పంటలు బాగా పండేవి.

ప్రస్తుతం కాలువ నీరు వచ్చిన తర్వాత అత్యధి-కంగా వరి, చెఱకు, మొక్కజొన్న, పత్తి, మిరప పం-టలు పండిస్తున్నారు.

పూర్వము కమ్మరి, వడ్ల, కంసాలి, మంగలి, కురువ, కుమ్మరి, బ్రాహ్మణ, పద్మశాలి, మాదిగ, కాపు, మాల, బోయ, చాకలి, తమ్మలి, ముస్లిములు, కోమట్లు, కత్తెరలు, నాయకోలు. ఈ కులాల వారు వారి వారి వృత్తులను కొనసాగిస్తూ వారి జీవనం సాగిస్తారు.

ఈ వృత్తుల వారు ఇప్పటికి కూడా ఉన్నారు. కమ్మరి వారు ఇనుప సామాన్ల వ్యవసాయ పనిముట్లు, వడ్ల వారు చెక్క పని అనగా తలుపులు, కిటికీలు వ్యవ-సాయానికి పనికి వచ్చే నాగలి, గొర్రు, గుంటుక మరియు ఇతర వ్యవసాయ పనిముట్లు తయారు చేసేవారు, కంసాలి వారు బంగారు వస్తువులు, మంగలి వారు క్షవర వృత్తి, కురువ వారు గొర్ల మేపడం, కుమ్మరి వారు కుండలు చేయడం, బ్రాహ్మణ వారు వేదాలు చెప్పడం, పద్మశాలి వారు ఈతల పోగులు, బట్టలు అల్లేవారు, మాదిగ వారు జంతు చర్మంతో చెప్పులు

కుట్టేవారు, మాల వారు శవణం సమధించిన గుంతలను త్రవ్వేవారు, చాకలి వారు బట్టలు ఉతికే-వారు, తమ్మళి వారు ఆలయాలలో పూజలు చేస్తా-రు.

విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయంను వర్ష ధారం ద్వారా పంటలు పండించే వారు. చెరువులు, నదులు ఉన్న దగ్గర రైతులు నీటిని మోట కొట్టి నీటిని పొలాలకు మరలించేవారు. విద్యుత్ సౌకర్యం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు నిర్మించి వర్షపు నీటిని నిల్వ ఉంచి ఆ నీటిని కాలువల ద్వారా పంట పొలాలకు పంపుతున్నారు. విద్యుత్తను తయారు చేస్తున్నారు. బోర్లు త్రవ్వి భూమిలోని నీటిని బయటకి తీసి ఆ నీటి ద్వారా పంటలు పండిస్తున్నారు.

అప్పటి కాలంలో పశువుల పెంపకం ఒక వృత్తిగా ఉండేది. ఆవులు, గేదెలు, మేకలు, కోళ్ళు, గొర్రెలు అధికంగా ఇళ్ళలోను మరియు పాకలలోను పెంచేవారు. వీటి ద్వారా మాంసం, గ్రుడ్లు, ఉన్ని, పాలు, పెరుగు, వెన్న, సంచులు, చెప్పులు ఇతర వస్తువులు తయారు చేసే-వారు. ఇప్పుడు ఇళ్ళలో పెంచుకునే పశువులు

మరియు పక్షులు చాలా వరకు తగ్గిపోయాయి. వాటి-కి బదులుగా కోళ్ళ ఫారమ్‌లు పశువుల షెడ్లు అధిక-కంగా ఉన్నాయి. ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలలో గోసంరక్షణ-శాలలు అధికంగా ఉన్నాయి.

పూర్వపు విద్యార్థులు వీధి దీపాలు, లాంతరు ఉపయోగించి వారి చదువులు కొనసాగించేవారు. కాల-క్రమేణా సుమారు 1990లో పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం ఏర్పడింది. అప్పటి నుండి రాత్రి పూట తరగతులు అక్షర జ్యోతి, అక్షర కిరణం, రాత్రి బడి పేరిట పనికి వెళ్ళి వచ్చిన రైతుల చేత విద్యను చెప్పడం, నేర్పించడం జరిగింది. ప్రతి తరగతి గదికి కరెంటు సౌకర్యం ఏర్పడింది.

మా ఊరిలో సుమారుగా 1900 మధ్య కాలం-లో కరెంటు సౌకర్యం ఏర్పడింది. ప్రతి స్తంభానికి ఒక చిన్న బల్బును ఏర్పాటు చేసినారు. ఇప్పుడు ప్రతి వీధిలో ఎక్కువ వెలుతురు వచ్చే కరెంటు ఆదా అవుతూ ఉండే పెద్ద LED బల్బును వీధి స్తంభాలకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా సూర్యరశ్మి ద్వారా వెలిగే సోలార్ బల్బులను ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా ప్రభుత్వ ఆఫీసులు మరియు గుడి,

బడి దగ్గర కరెంటు చర్జింగ్ బల్బులు ఏర్పాటు చేశారు.

మా ఊరిలో మామిడి, జామ, బత్తాయి, బంతి, కనకాంబరం తోటలు ఉన్నాయి.

పూర్వ కాలంలో టి.వి. లేకముందు డ్రామాలు, హరికథలు, బుర్ర కథలు, తోలు బొమ్మలాటలు, బట్ట సినిమాలు, జానపదాలు, భజనలు, వినోదాలుగా ఉండేవి.

ఇప్పుడు టి.విలు, సెల్ ఫోనలు మరియు పార్కులు ద్వారా పిల్లలు వాటికి అలవాటు పడి పూర్వపు వినోదాలకు, ఆటలకు దూరంగా ఉన్నారు. దీనివల్ల పిల్లలకు శారీరక వ్యాయామం లేక ఊబకాయంతో బాధ పడుతున్నారు. కూర్చున్న దగ్గరే టి.వి చూడడం, వీడియో గేమ్స్ ఆడడం ద్వారా పిల్లలో శారీరక శ్రమ లేకపోవడం అధికంగా ఇంట్లో ఉండడం వల్ల ప్రకృతి గాలి తగ్గలక ఊపిరితిత్తుల వ్యాధులు కూడా జబ్బులు, టి.వి, సెల్ ఫోనలు అధికంగా చూడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం జరుగుతుంది.

మా గ్రామంలో ఉగాది, దసరా, దీపావళి, ఏరువాక పౌర్ణమి, సంక్రాంతి, క్రిష్ణష్టమి, క్రిస్మస్, మొహరం, పండుగలు జరుపుకుంటారు. ఇవే కాకుండా జనవరి 26న గణతంత్ర దినోత్సవం, ఆగష్టు 15న

స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబర్ 2న గాంధీ జయంతి, జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, ఏప్రి-ల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలు కుల, మత, భేదం లేకుండా మా గ్రామంలో అందరం కలిసి జరుపు-కుంటాం.

పూర్వం మా గ్రామంలో పారిశుధ్యం అంతంతమాత్రం-గా ఉండేది. మురికి నీటి కాలువ ఉండేది కాదు. నీరు ఎకడ పడితే అకడ నిలువ ఉండేది. చెత్త-చెదారం ఎకడ పడితే అకడ పడవేసేవారు. రోడ్లు సరిగ్గా ఉండేవి కావు.

ఇప్పుడు వీధులలో రోడ్లు, మురికి కాలువలు ఉన్నాయి. వాటిని శుభ్రం చేయడానికి గ్రామ పం-చాయితీ వారు శుభ్రం చేస్తారు. మా ఊరి నుండి పట్టణానికి వెళ్లడానికి తారు రోడ్డును వేశారు. గుడి, బడి, ప్రభుత్వ ఆఫీసు చుట్టూ కంపోండు గోడ-ను నిర్మించారు.

పూర్వంలో వ్యవసాయం చేయడానికి నీరు లేక పంటలు పండక బ్రతుకు తెరువు కోసం ప్రజ-లు వలస పోయేవారు.

వ్యవసాయ ఆధారిత యంత్రాలు, పశువుల్లో అన్ని

రెండు బావులు ఉన్నాయి. గ్రామ రవాణా సౌకర్యం
కూడా కొంతమేరకు విస్తరింపబడటం జరిగింది. పారి
-శుద్ధ్యం కూడా చాలా అభివృద్ధి జరిగింది గ్రామం అన్ని
వైపులా రోడ్లు నిర్మాణం కాలువలు ఏర్పాటు చేశారు.

ఇలా చాలా ప్రగతి జరగడం, పల్లె ప్రగతి,
రోడ్ల పైన చెట్లు ఇరువైపులా నాటడం, ఇంటి ఇంటికి
చెట్లు నాటడం వాటివి ఇప్పటి వారి జీవనగతు
-లు ఇలా ఉన్నవి.

మా గ్రామంలో వివిధ వృత్తుల మధ్య సమన్వ
-యం. కుమ్మరి, కమ్మరి, వడ్ల, మాదిగ, మాల, కంసాలి,
బ్రాహ్మణ, కురువ, బోయ, ఎరుకలి, మంగలి, కత్తెరోళ్లు,
చాకలి, రెడ్డి, కొండోళ్లు వారి వారి వృత్తుల మధ్య సమ
-న్వయంగా పని చేసుకుంటు వారి జీవన విధానం కొనసాగి
-స్తారు. మా గ్రామాలలో ప్రధాన వృత్తి వ్యవసాయం.
వ్యవసాయం దేశానికి వెన్నెముక. వ్యవసాయం చేయు
రైతులు వారికి కావలసిన వ్యవసాయ పనిముట్లు వారికి
నచ్చిన వారి దగ్గర కాని పనిముట్లు ఉంటే వారి దగ్గర
తీసుకుంటారు. ఒకరికి కావలసి వస్తువులు మరొకరు
సహాయంగా తీసుకొని తిరిగి ఇస్తారు. అన్ని వృత్తుల
వారు ఐక్యంగా కలిసి మెలిసి ఉంటారు.

ఈ విధంగా మా ఊరిలో వృత్తుల మధ్య సమన్వయం
బాగా ఉండేది.

## సామాజిక బంధాలు

గ్రామంలో ఉండే కులాల, మతాల మధ్య చాలా అను-బంధం, అనురాగం ఉంది. పెద్దవారు, చిన్నవారు అంద-రు కలిసి మెలిసి స్నేహంగా రచ్చబండ, అరుగుల మీద కూర్చొని మంచి, చెడులు మాట్లాడుకుంటారు. మా గ్రామంలో రెడ్డి, కురువ, బోయ. ఇలా అన్ని కులాల వారు అక్క, బావ, మామ, అత్త, తాత, అవ్వ ఇలా కుల, మత భేదాలు లేకుండా పిలుచుకునేవారు. మా గ్రామంలో హిందువులు చేసే పండుగలు క్రిస్టియన్స్ కూడా జరుపుకుంటారు. మరియు ముస్లిములు కూడా వీరు జరుపుకుంటారు. వారి పండుగలు అందరు కుల, మత రైతులు కూలీ పని చేసేవారు. మా భేదం లేకుండా కలిసి భోజనం చేసేవారు. పిండి వంటలుచేసి పండుగ గ్రామంలో పండగలకు పిలిచి వాళ్లతో అతిథి మర్యాద చేసుకొని వారిని ఇంటికి పెడతారు. హిందువుల, ఇళ్లలో వారికి పిండి వంటలు ముస్లిములు, క్రైస్తవులు వీరు వారి వారి మత గ్రంథాలను చాలా గౌరవంగా గౌరవిస్తు వాటి గురించి తెలియ-జేస్తారు. ఈ కులం, ఆ మతం అనే భేదం గ్రామ-ంలో ఏమి లేవు. అందరు అన్యోన్యంగా, అనురాగ-ంతో సంతోషంగా ఆటి జీవనం గడిపేవారు.

# ః సాంస్కృతిక అంశాలు ః

మా గ్రామంలో శ్రీశ్రీశ్రీ మూలవిరాట్ పోతులూరి వీర-బ్రహ్మం గారి జాతర అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

శ్లో॥ శ్రీమదచ్యుత వక్షస్థం। సిద్ధానందదాయకం॥ కాలజ్ఞాన ప్రవ-క్తారం। వీరబ్రహ్మ గురుంభజే॥. తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం, రైపాడు గ్రామ సమీపమున వెలసిన శ్రీశ్రీశ్రీ మూల విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి దేవాలయం నిర్మాణము జరిగినప్పటి నుండి ప్రతి వైశాఖ శుద్ధ దశమి రోజులలో ఆరాధనోత్సవాలు ఘనంగా జరుపు-కుంటారు. ఈ ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సర వైశాఖ శుద్ధ నవమి, దశమి అనగా 10, 11-5-2022 తేదీన మా గ్రామంలో ఈ సారి ఆరాధనోత్సవాలకు అందరూ ఆహ్వానితులే.

"ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" అను గీతార్థము ననుసరించి దేవరూపంబున కాక నర రూపమును దాల్చి మనిషి, మానవత్వమును బోధించి, నీ నా భేదము లేని వాడు నారాయణుడని, మత భేదము లేనివాడు మాధ-వుడని త్రికరణశుద్ధి కలవాడే త్రిమూర్తి స్వరూపుడనియు, సంసారమునందుండియు సంసారంబును మిథ్యజేసి, సర్వమంత్రాలైన "ఓంకారం" యందు నిలచిన సంసారి రాజయోగి స్వామి! అని

రాజయోగము రమ్యమైనదని రాజయోగియై సద్భక్తిని తెలుపుతూ సదాచారం ఆచరించిన మహానుభావుడు శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆజ్ఞను శిరసావహించి సద్గతి పొంద-మనని మా పాదదాసుని ప్రార్థన. జాతర జరిగే మొదటి రోజున తెల్లవారు జామున నుండి పుణ్యాహవాచనం, అభిషేకము, అనంతరము మంగళహారతి, మహాత్ముల ద్వార ప్రసాదములు స్వీకరిం-చి కార్యక్రమములను జయప్రదం గావించి శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కృపకు పాత్రులు అవుతారు. సాయంకాల సమయాలో ఆధ్యాత్మిక ప్రసంగము, రాత్రి భజన కార్యక్రమములు చేస్తారు. రెండవ రోజున తెల్లవారుజామున సుప్రభాత పూజ, మఠపారాయణ, శ్రీ స్వామి వారికి పూజా కార్య-క్రమములు, నవగ్రహయాగహోమము, అనంతరము అన్న సంతర్పణ సాయంకాల సమయంలో శ్రీశ్రీశ్రీ యూలవరంటి పోతులూరి వీరబ్రహ్మం గారి దివ్య రథోత్సవము" కన్నుల పండుగగా జరు-పుకుంటాము. స్వామి వారి జాతర జరపడానికి విరాళ దాతలు శ్రీ మధుసూధన్ రెడ్డి గారు 4,50,016 మరియు శ్రీ వడ్ల వీరయ్య ఆచారి గారు 1,00,016 రథము విరాళ దాతలు, రాతి ధ్వజ స్తంభ దాత శ్రీ వడ్ల వీరయ్య ఆచారి గారు 2,00,016 ఇచ్చారు. నిత్య దీపారాధనకు చమురు దాత కీ॥శే॥ పేరాబు

చలమయ్య గారి కుమారుడు వేణుగోపాల్ రెడ్డి, కీ॥ శే॥ సి. రామ
చంద్ర రావు జ్ఞాపకార్థం కుమారుడు సి. పాండుగారు, కుమారి
మద్దిలేటి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఈశ్వరయ్య గారు,
కీ॥ శే॥ గద్దం బుచ్చన్న గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు
మద్దిలేటి గారు వీరు అందరు జాతర ఉన్ని రోజులు గ్రా
-మ ప్రజలందరుకు అన్నదాన కార్యక్రమము చేస్తారు.

మా గ్రామంలో జాతర సమయంలో రాష్ట్రస్థాయి
కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. మొదటి బహుమతి శ్రీ ఎస్.
శ్రీనివాసులు గారు EX ZPTC రూ॥ 30,000, ద్వితీయ బహుమతి
శ్రీమతి సుజాత రామకృష్ణ రెడ్డి గారు. 20,000 వడ్డేపల్లి మున్సిపల్
వైస్ ఛైర్మన్, శైపాడు, తృతీయ బహుమతి శ్రీయం నాగేశ్వర
-రెడ్డి గారు, 10,000 (R.D.S) మాజీ నీటి సంఘం అధ్యక్షుడు.
జిల్లా స్థాయి వృషభరాజముల బల ప్రదర్శనలు నిర్వహించిన
పెద్దలు దాతలు మొదటి బహుమతి శ్రీ ఆర్. మధుసూదన్ రెడ్డి
గారు EX MPTC 25,000, రెండవ బహుమతి. శ్రీ కరుణాకర్ గారు వడ్డే
-పల్లి మున్సిపల్ ఛైర్మన్, వడ్డేపల్లి 20,000, తృతీయ బహు
-మతి సంబన్న మునుమంద్ల, శ్రీయునిల, కటికె పతి 15,000. 4వ
బహుమతి శ్రీ దామోదర్ గారు. బి. చిన్న భీముడు 5000 ఇచ్చారు.
గ్రామీణ క్రీడలు బహుమతి దాతలు శ్రీ యం. మద్దిలేటి
గారు (8,000) ① పరుగు పందెంకు మొదటి బహుమతి

2,000 , ద్వితీయ బహుమతి రూ 1,000 , స్లో బైకు పందెం బహుమతి 1,000 , ఇసుక సంచి ప్రథమ బహుమతి 1500, ద్వితీయ బహుమతి 800 , ప్రతి సంవత్సరము గుడికి విద్యుత్దీపాలంకరణ కొరకు దాత కీ॥శే॥ గుర్నారెడ్డి గారి కుమారుడు శ్రీయుత వెంకటేశ్వర రెడ్డి గారు. ఈ జాతర ఆలయ వ్యవస్థాపకులు శ్రీ॥ శ్రీ॥ శ్రీమతి. శ్రీ పి.వి. నాగరత్నాచారి గారు. ఈ జాతర నిర్వహిస్తారు.

"శ్రీ స్వామి వారి దివ్య రథోత్సవము" పై కార్యక్రమంలో స్త్రీ, పురుష భేదము లేకుండా యువకులు, రైతులు, ప్రజలు, గ్రామ పెద్దలు ఉంటారు. కుల, మత భేదాలు లేకుండా మా గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాలు జరుపుకుంటారు.

పూర్వం మా గ్రామంలో కబడ్డీ, బొంగరం, ఉప్పర పెట్టె, జిల్లంగోడు, క్రికెట్, గోలీ ఆటలు ఇలా ఆడుకునేవారు. చిన్న పిల్లలు ఎక్కువగా దాగుడుమూతలు ఆడుతారు. అందరూ కలిసిమెలిసి ఈ క్రీడా ఆటల్లో పాల్గొంటారు.

మా గ్రామంలో కథలు, భజనలు అనగా కవయిత్రి మొల్ల, బ్రహ్మం గారి కథలు, నాటకాలు, డా॥ బి.ఆర్. అంబేద్కర్, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, బుర్రకథ, పల్నాటి యుద్ధం, భజన పాటలు, తోలుబొమ్మలాట ఇలా చాలా కథలు చెప్పారు.

ఈ నాటకాలు, కథలు చెప్పే వారి పేర్లు జయన్న, నాగ-రాజు, ఎల్లయ్య అనే వై అన్నీ కథలు చెప్తారు. వీరికి ఈ కథలు, నాటకాలు చెప్పిన పండితుడు పోల్లూరం గ్రామం కర్నూల్ జిల్లాలో ఉన్నారు. మా గ్రామంలో 1991 నుండి ఈ కథలు జయన్న, నాగరాజు, ఎల్లయ్య అనేవారు చెప్తారు. వీరు మా గ్రామంలోనే కాకుండా మహబూబ్‌నగర్‌లో జరిగే ఉత్సవాలలో మరియు ఏ గ్రామంలో వారు పిలిస్తే అక్కడ కూడా కథలు, నాటకాలు చెప్పువారు.

మా గ్రామంలో ప్రత్యేకంగా వినాయక చవితి, విజయ దశమి నవరాత్రులు, కృష్ణాష్టమి, దసరా, ఉగాది, కార్తీక పౌర్ణమి, సంక్రాంతి, శ్రీరామ నవమి, నాగుల చవితి, క్రిస్మస్, మొహర్రం, గంధం, ఉరుసు, పెద్ద దేవర ఇలా మా గ్రామంలో ఈ పండుగలను బాగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

మా గ్రామంలో చాలా అక్షరాస్యత గల వారున్నారు. ప్రతి ఒకరి ఇంటికి 3 చొప్పున చదువుకున్నవారున్నారు. చదువుకున్న వాళ్ళు 70% ఉన్నారు. చదుకోనివాళ్ళు 30% వరకు ఉన్నారు. ఇప్పటి కాలంలో చదువుకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు. తల్లిదండ్రులు అందరు ఇప్పటి కాలంలో చదువుకోవడానికి పిల్లలను పంపిస్తున్నారు. చదువుకుంటే చదువున్న వ్యక్తి ఆ ఇల్లు, ఆ కుటుంబం, ఆ ఊరు, ఆదేశం చాలా

బాగుంటుంది. అని పెద్దలు అంటారు.

నిరుద్యోగం అనేది ఈ కాలంలో చూస్తే ప్రపంచానికే, దేశాని కంతటికి ఎక్కువైపోతుంది. ఎందుకంటే ఎక్కువ చదువుకున్న వారు ఉన్నాయి. ఉద్యోగం తక్కువ ఉండడం వలన చాలా మంది నిరుద్యోగంగా మిగిలిపోయారు. చదువుకున్న వారు వంద శాతం ఉంటే అందులో 50 శాతం మంది నిరుద్యోగంగా ఉండి పోయారు. చదివిన చదువు సరియైన ఉద్యోగం లేక ప్రజలు చాలా బాధపడుతున్నారు. నిరుద్యో-గులు అందరు వారు తమకు నచ్చిన రంగాలలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రైవేట్ రంగాలలో వారికి ఇష్టం లేక పోయిన వారు తమ జీవన విధానం కొనసాగిస్తు-న్నారు. గ్రామంలో కొంత మంది యువతీ, యువకులు ప్రభు-త్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు.

## తెలంగాణాలో ఉద్యోగం - పునర్నిర్మాణం :

తెలంగాణ వచ్చిన తరువాత మా ఊర్లో స్పష్టంగా ఈ మార్పులు కనిపిస్తున్నవి. అవి తెలంగాణ వచ్చిన తరువాత ఎన్నో పథకాలు వచ్చాయి. అవి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు, నిరు పేదల ఆకలి తీర్చే అక్షయ పాత్ర

రూ॥1 కిలో బియ్యం, తల్లి బిడ్డలకు ఆరోగ్య లక్ష్మి, కొత్తగా 542 రెసిడెన్షియల్ స్కూళ్ళు, మాతా శిశు సంరక్షణకు కేసిఆర్ కిట్స్, గొర్రెల పంపక పథకం, తెలంగాణకు హరిత హారం, ఇలా చాలా పథకాలు వచ్చాయి. భవితకు భరోసానిచ్చిన పథకాలు ఇం-గారు తెలంగాణ సాధనకు మైలురాళ్ళు వంటివి. తెలంగాణ రాష్ట్రం వలన ఇంటి దగ్గర నీటి కుళాయి, ఊరికి రోడ్లు, ముసలి వాళ్ళ, (గు) వితంతువులకు, వికలాంగులకు ఫించన్ ఇచ్చి వారి వారి జీవితాలలో వెలుగు వచ్చింది. వారికి రాష్ట్రం-లోనే కాదు గ్రామంలో కూడా వివిధ పథకాలు గురించి ప్రజ-లు తెలుసుకున్నారు. రోడ్లపై చెత్తా చెదారం లేకుండా నీటుగా లేదా శుభ్రంగా ఉన్నాయి. మురికి నీరు రోడ్లపై పారకుం-డా కాలువలు నిర్మించారు.

ఇలా మా గ్రామం ఎంతో సంతోషంగా సాగుతుంది. మేము హైపాడు గ్రామంలో పుట్టినందుకు ఎంతో గర్విస్తున్నాము. మా ఊరిలో పిల్లలు, పెద్దలు సంతోషంగా జీవనాన్ని కొన-సాగిస్తున్నారు.